ప్రశాంతంగా ఎన్ఎంఎంఎస్ఎస్ పరీక్ష

కరీంనగర్ టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్ (ఎన్ఎంఎంఎస్ఎస్) అర్హత పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్‌రావు తెలిపారు. పరీక్ష నిర్వహణ కోసం ఎనిమిది కేంద్రాలను ఏర్పాటు చేయగా 1,451 మంది విద్యార్థులు హాజరుకావలసి ఉండగా 76 మంది గైర్హాజరైనట్లు చెప్పారు. మూడు పరీక్షా కేంద్రాలను డీఈవో, రెండు కేంద్రాలను ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్, ఎనిమిది పరీక్షా కేంద్రాలను ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఆకస్మికంగా తనిఖీ చేశారు.



కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు?

- గాంధీభవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీపై చర్చ
- అభ్యర్థి ఎంపికపై అభిప్రాయాల సేకరణ
- పార్టీ అనుబంధం, సామాజిక, ఆర్థిక, ప్రజాసంబంధాలపై ఆరా
- గెలుపే లక్ష్యంగా కసరత్తు
- టీపీసీసీ అధ్యక్షుడు, ప్రజాప్రతినిధులు, పార్టీ నేతల హాజరు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

వచ్చే మార్చిలోగా జరుగనున్న పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ మరో అడుగు ముందుకు వేస్తున్నది. ఇప్పటికే అభ్యర్థి ఎవరైతే బాగుంటుంది... అన్న విషయంలో పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు బృందంతో సర్వే చేయించి నివేదిక తెప్పించుకున్నది. ప్రస్తుతం ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీకి చెందిన వివిధ స్థాయిల ప్రజాప్రతినిధులు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, పార్టీలోని సీనియర్ నాయకులతో అభ్యర్థి ఎంపిక విషయమై చర్చించాలని భావించింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన సోమవారం గాంధీభవన్‌లో ఈ సమావేశం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసి ఆయా నేతలను హాజరు కావాలని సమాచారం అందించినట్లు తెలిసింది. ఎన్నికల సంఘం మార్చిలోగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నది. ఓటరు లిస్టు రూపొందించే కార్యక్రమంలో భాగంగా ఇప్పటికే నమోదు ప్రక్రియను చేపట్టి ముసాయిదా జాబితాను సిద్ధం చేసింది.

కొనసాగుతున్న ఓటర్ల నమోదు

కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల్లో ఉన్న 271 మండలాల్లో పట్టభద్రుల ఓటర్ల నమోదును చేపట్టి వచ్చిన దరఖాస్తులన్నింటిని పరిశీలించింది. ఈ నియోజకవర్గ పరిధిలో 3,58,579 దరఖాస్తులు రాగా సుమారు 41వేల దరఖాస్తులు వివిధ కారణాలతో తిరస్కరణకు గురికాగా సుమారు 3.16 లక్షల దరఖాస్తులను ఆమోదించి వారిని ఓటర్లుగా అంగీకరించినట్లు సమాచారం. ఈనెల 23వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన పూర్తికాగా మళ్లీ ఈనెల 23 నుంచి డిసెంబర్ 9వ తేదీ వరకు రెండో విడత ఓటర్ల నమోదును చేపట్టింది. నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో ఎక్కువ ఓట్లు నమోదైనట్లు తెలిసింది. ఆమోదం పొందిన 3.16 లక్షల ఓట్లలో సుమారు 1.45 లక్షల ఓట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందినవే ఉన్నాయని తెలుస్తున్నది. ఈ ఓటర్ల నమోదు అంశాన్ని అభ్యర్థుల ఎంపికలో పరిగణలోకి తీసుకొని చర్చించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

ఆశావహుల్లో కరీంనగర్ వారే అధికం

కాంగ్రెస్ అభ్యర్థిత్వం ఆశిస్తున్నవారిలోనూ కరీంనగర్‌కు చెందినవారే అధికంగా ఉన్నారు. జిల్లా నుంచి కాంగ్రెస్ అభ్యర్థిత్వాన్ని అల్ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీగా పోటీచేయడానికి ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసిన ప్రసన్న హరికృష్ణ, ఇటీవల కరీంనగర్ ఎంపీగా పోటీ చేసిన వెలిచాల రాజేందర్‌రావు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ మెదక్ జిల్లాకు చెందిన ఆర్ సత్యనారాయణ, నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి ఆశిస్తున్నారు. వీరిలో నరేందర్‌రెడ్డి, ప్రసన్న హరికృష్ణ సభ్యత్వ నమోదు విషయంలో ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించారు. ప్రస్తుతం ఈ అభ్యర్థుల విషయంలోనే కాకుండా ఇంకా ఎవరైనా అభ్యర్థులు ఉన్నారా... అభ్యర్థిత్వం ఆశిస్తున్నవారి సామాజికవర్గం, ఆర్థిక స్థితిగతులు, ప్రజలతో వారికున్న సంబంధం, ప్రజల్లో వారిపై ఉన్న సానుకూల, వ్యతిరేక అంశాలను గాంధీభవన్‌లో జరిగే సమావేశంలో చర్చించే అవకాశమున్నట్లు తెలుస్తున్నది. మెజార్టీ ఓట్లు ఉమ్మడి జిల్లాలో నమోదు కావడంతో ఆ జిల్లా నుంచే అభ్యర్థిని నిలపాలా.. లేక అందరికీ ఆమోదయోగ్యమైన అభ్యర్థిని నిలపాలా అనే విషయంపై చర్చ జరిగే అవకాశముంది. పార్టీ నిర్ణయించిన అభ్యర్థి పక్షాన నేతలంతా ప్రచారం చేయడంతోపాటు డిసెంబరు 9వరకు ఇంకా పట్టభద్రుల ఓట్లను నమోదు చేయించడం ద్వారా బలాన్ని పెంచుకోవాలనే అంశంకూడా చర్చలో తెరపైకి వచ్చే అవకాశముందని చెబుతున్నారు.

పట్టును నిలబెట్టుకోవాలని..

పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు బృందం నియోజకవర్గ పరిధిలో

మిగతా 8వ పేజీలో... ..

బీజేపీ సభ్యత్వ నమోదులో కరీంనగర్ టాప్

- క్రియాశీల సభ్యత్వం తీసుకున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



బీజేపీ జిల్లా అధ్యక్షుడిచేతుల మీదుగా క్రియాశీల సభ్యత్వం తీసుకుంటున్న కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్

భగత్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదులో కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలిచిందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ తెలి పారు. ఆదివారం పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి చేతుల మీదుగా బండిసంజయ్‌కుమార్ క్రియాశీల సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధినాయకత్వం విధించిన లక్ష్యాన్ని మించి సభ్యులను నమోదు చేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 37.67 లక్షల సభ్యత్వాన్నినమోదు చేయాలని లక్ష్యం విధించగా నేటి వరకు 30 లక్షల సభ్యులు నమోదయ్యారన్నారు. అనుకున్న దానిని 75 శాతం పూర్తయిందన్నారు. జిల్లాల వారీగా చూస్తే కరీంనగర్ జిల్లా అగ్రభాగాన నిలిచిందన్నారు. జిల్లాలో రెండు లక్షలకు పైగా సభ్యత్వాలు నమోదు కావడం విశేషమన్నారు. భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో 20 వేల లోపు సభ్యత్వం నమో దైందన్నారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజక వర్గంలో 61 వేల లక్ష్యం విధించగా 70 వేలకు పైగా సభ్యులను చేర్పించామన్నారు. పార్ల మెంట్ నియోజకవర్గం పరిధిలో 3 లక్షలకు పైగా సభ్యత్వాన్ని పూర్తి చేశామన్నారు. కరీం నగర్, హుస్నాబాద్, హుజూరాబాద్ నియోజక వర్గాల్లో విధించిన లక్ష్యానికి మించి సభ్యత్వాన్ని నమోదు చేశామన్నారు. ఈ సంద ర్భంగా కార్యకర్తలను అభినందించారు. కార్యకర్తల కృషి ఫలితంగానే స భ్యత్వ నమోదులో నంబర్‌వన్‌గా నిలిచామన్నారు. పార్లమెంట్ నియో జకవర్గంలోని కార్యకర్తలందరికి అభినందనలు తెలుపుతున్నామన్నారు.

సర్వే డేటా ఎంట్రీ కీలకమైనది

- డోర్ లాక్, వలస వెళ్లిన వారి వివరాలు ఫోన్ ద్వారా సేకరించాలి
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

కరీంనగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): సమగ్ర సర్వే చివరి దశకు చేరుకుందని, డేటా ఎంట్రీ చాలా కీలకమైందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఆయన సమగ్ర సర్వేపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డేటా ఎంట్రీలో తప్పులు జరుగకుండా చూసుకోవాలన్నారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్ లాక్, అందుబాటులో లేనివారికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. కొన్ని వసతి గృహాల్లో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రతపై సారించాలని ఆదేశించారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో సుమారు మూడు లక్షలకు పైగా ఇళ్లు ఉండగా ఇప్పటివరకు 95.1 శాతం సర్వే పూర్తయిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలతోపాటు పట్టణ ప్రాంతాల్లో సర్వే పూర్తయిందన్నారు. ఇళ్లకు తాళం వేసి ఉంటే వారి ఫోన్ నంబర్ తీసుకుని సర్వే గురించి సమాచారం ఇస్తున్నట్లు తెలిపారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ పమేలా సత్పతి

సర్వే వివరాల కంప్యూటరీకరణ వేగవంతం చేయాలి

సమగ్ర కుటుంబ సర్వే వివరాల కంప్యూట రీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అధికారులతో సమావేశం నిర్వహించారు. తప్పులు లేకుండా వివరాలను నమోదు చేయాలన్నారు. సందేహాలు, సలహాల కోసం జిల్లాలో టోల్ ఫ్రీ నంబర్ 18004254731ను సంప్రదించాలన్నారు. అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ తాళం వేసి ఉన్న ఇళ్లకు రెండు మూడు సార్లు వెళ్లి చెక్ చేయాలన్నారు. సమావేశంలో జడ్పీ సీఈవో వెంకటేశ్వర్లు, సీపీవో కొమురయ్య పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

కరీంనగర్ టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మంత్రివర్గ ఉపసంఘాన్ని వెంటనే ఏర్పాటు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కటకం రమేశ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం నగరంలో ఏర్పాటు చేసిన టీఆర్‌టీఎఫ్ జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. 317 బాధితులకు న్యాయం చేకూర్చేందుకు మంత్రివర్గ సబ్ కమిటీ నివేదిక సమర్పించిందని, బదిలీ ఉత్తర్వులు వెలువడటంతో జాప్యం జరుగుతుండడంతో ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాజా మంజూరలీ, రాష్ట్ర కన్వీనర్ శంకిశీల ప్రభాకర్‌రావు, కొత్త దయాకర్, మధుచంద్ర, అబిబుర్ రహమాన్, సలీం, భద్రయ్య, హాయల్ లతీఫ్, మొయిజ్, అరవింద్, దివాకర్, ఉపేందర్, అనిల్, రామారావు, శర్మ, ప్రధాన కార్యదర్శి అశోక్‌రావు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనపై ప్రజలందరూ సంతోషంగా ఉన్నారు

- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి



కరీంనగర్‌లో స్వీట్లు పంచుతున్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

కరీంనగర్ అర్బన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రజా పాలనపై రాష్ట్రంలోని సబ్బండ వర్గాలు సంతోషంగా ఉన్నాయని సుడా చైర్మన్, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నా రు. నగరంలోని 51వ డివిజన్‌లోని మార్కె ట్ రోడ్ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రజా పాలన సంబరాలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలు, కుల గణన సక్ర మంగా జరుగుతుండడంపై ప్రజలు సం తోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నగర ప్రధాన కార్యదర్శి సర్దార్ ధన్నాసింగ్, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రవణ్ నాయక్, రాజుగౌడ్, పోరండ్ల రమేష్, తమ్మిడి ఏద్రా, మాసూమ్‌ఖాన్, బషీర్, సత్యనారాయణరెడ్డి, కిరణ్‌రెడ్డి, ఖలీల్, భారీ, కీర్తికుమార్, రజితరెడ్డి, ముల్కల కవిత, ఊరడి లత, జ్యోతిరెడ్డి, షబానా పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలిగా లత

సుభాష్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలిగా దమ్మగళ్ల లతను ఎన్నుకున్నారు. ఆదివారం నగరంలోని గణాంక భవన్‌లో నిర్వహించిన ఎన్నికల్లో లతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్, రాష్ట్ర కోర్‌కమిటీ మెంబర్ ఎలకపల్లి కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి కొత్తూరు లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షుడు అంబాల రాజు, యూత్ అధ్యక్షుడు దీకొండ కుమారస్వామి, జగిత్యాల యూత్ అధ్యక్షుడు దీకొండ అజయ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కలువల మల్లయ్య, అధికార ప్రతినిధి అల్వాల రవీందర్, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి చామంతి పాల్గొన్నారు.



తెల్ల బంగారానికి ‘మద్దతు’ ఏది?

- కనిష్ఠ ధర రూ. 7,221తో సీసీఐ కొనుగోళ్లు
- అందని ద్రాక్షగా గరిష్ఠ ధర

జమ్మికుంట రూరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో తెల్ల బంగారానికి మద్దతు ధర దక్కడం లేదు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొంటున్నప్పటికీ అందులో 85 శాతం మేర కనిష్ఠ ధర 7,221 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధరల్లో గరిష్ఠంగా చెల్లించాల్సిన ధర 7,521 రూపాయలు ఒకరిద్దరు రైతులకే దక్కుతోంది. ఈ సీజన్‌లో సెప్టెంబరు 25 నుంచి యార్డుకు పత్తి రాక ప్రారంభమైంది. అక్టోబరు 22న సీసీఐ కొనుగోలు కేంద్రం ప్రారంభించింది. పత్తిలో తేమ ఎక్కువుందని 18 రోజులు కొనుగోళ్లకు దూరంగా ఉంది. రెండు వారాల క్రితం కొనుగోళ్లు ప్రారంభించింది. మార్కెట్ యార్డుకు నిత్యం నాలుగు వేల నుంచి 4,500 క్వింటాళ్ల మేరా పత్తి విక్రయానికి వస్తుంది. ప్రతి రోజు మూడు వేల క్వింటాళ్ల పైచిలుకు పత్తిని సీసీఐ కొనుగోలు చేస్తుంది. ఎనిమిది శాతం నుంచి 12 శాతంలోపు తేమ ఉన్న పత్తికి 7,521 నుంచి 7,221 రూపాయల మద్దతు ధర చెల్లించాల్సి ఉంది. సీసీఐ సిబ్బంది మాత్రం కింది ధర 7,221 రూపాయలతోనే ఎక్కువ పత్తి కొంటున్నారు. పత్తిలో తేమ శాతం తగ్గి నాణ్యత ప్రమాణాల ప్రకారం యార్డుకు వస్తున్నప్పటికి ప్రతి చిన్న అంశాన్ని భూతద్దంలో చూపిస్తూ ధర తగ్గించడంపై రైతులు మండిపడుతున్నారు.



యార్డులో పత్తిని పరిశీలిస్తున్న డీడీఎం పద్మావతి (ఫైల్)

రూ. ఏడు వేలు దాటని ప్రైవేట్ ధర

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రైవేట్ ట్రేడర్స్ ఏడు వేల రూపాయలకు మించి ధర పెట్టడం లేదు. క్వింటాల్‌కు గరిష్ఠంగా 6,850 నుంచి 6,950, కనిష్ఠంగా 6,500 రూపాయలు చెల్లిస్తున్నారు. యార్డుకు నాణ్యమైన పత్తి వస్తున్నప్పటికి సిండికేట్‌గా మారిన ప్రైవేట్ ట్రేడర్స్ మాత్రం ధర ఏడు వేల రూపాయలు దాటనివ్వక పోవడం గమనార్హం. మద్దతు ధరలో సీసీఐ కోతలు పెడుతుండగా, ప్రైవేట్ ట్రేడర్స్ ధరలను ముందుకు కదలనివ్వక పోవడంపై రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

పత్తి ధరల్లో కోతలు

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తి కొంటున్నా ప్రైవేట్ ట్రేడర్స్ మిల్లుల్లోకి దిగుమతి కోసం వెళ్లిన తర్వాత తేమ, నాణ్యత సరిగా లేదని ధరల్లో కోతలు పెడుతున్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించి పత్తి ధరల్లో కోతల నుంచి కాపాడాలని రైతులు కోరుతున్నారు.

తెలంగాణలో ప్రజాస్వామ్యం ఖూనీ

- అబద్ధాలు ఆడడంలో సీఎంకు డబుల్ పీహెచ్‌డీ ఇవ్వొచ్చు
- దేవుళ్లపై ఒట్టు పెట్టి మోసం చేసిన రేవంత్‌రెడ్డి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

- హుజూరాబాద్, ఆంధ్రజ్యోతి

7

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, SOOR RAAJAIAH S/O.SOOR RAAJAIAH, R/O. H.NO: 2-23/20, JUBLINAGAR, KARIMNAGAR, I, HAVE CHANGED OUR SURNAME AS "SURA RAJAIAH S/O. SURA RAAJAIAH.

AJK-16203

CHANGE OF NAME

★ I, JAKKULA LINGAIAH S/O. JAKKULA BIKSHAPATHI, R/O. H.NO: 8-2/2/2/101, REDDY COLONY, BODUPPAL, MEDCHAL, I HAVE CHANGED MY NAME AS "JAKKULA LINGAMURTHY "S/O.JAKKULA BIKSHAPATHI

AJK-16203

CHANGE OF NAME

★ I, "SOOR LAXMI" W/O.SURA RAJAIAH, R/O. H.NO: 2-23/20, JUBLINAGAR, KARIMNAGAR, I, HAVE CHANGED OUR'S SURNAME AS "SURA LAXMI" W/O. SURA RAJAIAH.

AJK-16203

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటన దారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్: 9703618691, 99854 10640

జగిత్యాల :- సెల్ : 99854 11262

మెట్‌పల్లి :- సెల్ : 70131 42966

వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063

పెద్దపల్లి :- 95509 00238



కరీంనగర్ సెల్ : 99854 11278, 99859 21353, 97036 18691, 99854 10640, పెద్దపల్లి సెల్ : 95509 00238

జగిత్యాల సెల్: 99854 11262 , మెట్‌పల్లి సెల్: 70131 42966,

వేములవాడ, సిరిసిల్ల సెల్: 99854 11063

చీకటి దందాలకు చెక్



గంజాయి సరఫరాదారుల అరెస్టు చూపిస్తున్న పోలీసులు(ఫైల్)

- అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల ఉక్కుపాదం
- గంజాయి వినియోగం, విక్రయాలపై నిరంతర నిఘా
- రేషన్ బియ్యం, ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట
- పేకాట స్థావరాలపై దాడులు

మంథని, నవంబరు 22 (ఆంధ్రజ్యోతి): మంథని ప్రాంతంలో చీకటి దందాలకు పోలీసులు చెక్ పెడుతున్నారు. యువతను పెడదారి పట్టించి వారి జీవితాలను నాశం చేస్తున్న గంజాయి స్మగ్లర్లు, రేషన్ బియ్యాన్ని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు, ఇసుక అక్రమ రవాణా, పేకాట, తదితర అసాంఘిక కార్యకలపాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ నేతృత్వంలో మంథని సీఐ రాజు, ఎస్‌ఐలు రమేష్, చంద్రకుమార్, నరేష్‌లు తమ సిబ్బందితో కలిసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తూ దాడులు చేస్తున్నారు. దీంతో గంజాయి సరఫరా, క్రయవిక్రయాలు, రేషన్ బియ్య, ఇసుక అక్రమ రవాణాలాంటి పలు కేసులు మంథని పోలీసు స్టేషన్‌లో నమోదయ్యాయి. వీటిల్లో ప్రమేయం ఉన్న వారిని పదుల సంఖ్యలో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



పోలీసులు పట్టుకున్న రేషన్ బియ్యం (ఫైల్)

● 457.42 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం..

మంథని పోలీసు సర్కిల్ పరిధి నుంచి నుంచి మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న 457.42 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు వీటిక సంబంధించి 17 కేసులు నమోదు చేశారు. ఈ అక్రమ దందాలో 35 మంది నిందితులుగా ఉండగా, వారిలో 32 మంది అరెస్టు చేశారు. మరో 3 అరెస్టు చేయాల్సి ఉంది. మంథని పట్టణంతోపాటు సిరిపురం బ్యారేజీ సమీపంలో, పలుచోట్ల నిర్వహించిన తనిఖీల్లో రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న పలు వాహనాలను సీజ్ చేశారు. బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు.

7.91 కిలోల గంజాయి స్వాధీనం.. 20 మంది అరెస్టు

మంథని పోలీసు సర్కిల్ పరిధిలోని మంథని, ముత్తారం, రామగిరి పోలీసు స్టేషన్ల పరిధిలో కొద్ది నెలలుగా దాడులు చేసి 7.91 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటికి సంబంధించి 5 కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో 25 మంది నిందితులుగా ఉండగా, వారిలో 20 మందిని ఇప్పటికే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. మరో 5 మంది అరెస్టు చేయాల్సి ఉంది. 40సార్లు వాహనాల తనిఖీలు చేపట్టారు. 12 హాట్ స్పాట్‌లను గుర్తించారు. గంజాయి సేవించడం, సరఫరా, రవాణా, క్రయవిక్రయాలతో సంబంధాలు ఉన్న 56 మందికి కౌన్సెలింగ్ నిర్వహించారు. కళాశాలు, గ్రామాల్లో సైతం ప్రత్యేక కార్యక్రమాల ద్వారా గంజాయి సేవించడం వలన కలిగే అనర్థాలపై యువతకు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు.

● ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వాహనాలు సీజ్..

మంథని సర్కిల్ పరిధిలోని గోదావరి, మానేరు నదుల నుంచి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న 12 లారీలను, 17 ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు. వీటి నుంచి ఇసుకను స్వాధీనం చేసుకొని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న 62 మందిపై కేసులు నమోదు చేశారు.

● పేకాటలో రూ.2.30లక్షలు స్వాధీనం..

సర్కిల్ పరిధిలోని పలు పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు చేశారు. వేర్వేరుగా నిర్వహించిన 8 దాడులు 58 మందిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. వీరి నుంచి 2.30 లక్షల నగదు, సెల్ ఫోన్లు, వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. 31 మందికి కౌన్సెలింగ్ నిర్వహించారు.

● అసాంఘిక కార్యకలాపాలపై చట్టపరంగా చర్యలు

- మడత రమేష్, గోదావరిఖని ఏసీపీ



సమాజానికి నష్టం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక కార్యకలపాలపై పోలీసు శాఖ పరంగా ఉక్కుపాదం మోపుతాం. రామగుండం సీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలో గంజాయి రవాణా, సరఫరా, క్రయవిక్రయాలు, రేషన్ బియ్యం అక్రమ రవాణాతోపాటు ఇతర చీకటి దందాలను కట్టడి చేయటానికి చట్టపరంగా అన్ని చర్యలు తీసుకుంటాం. ఇలాంటి దందాలకు ఎవరు పాల్పడినాఉపేక్షించేది లేదు. ప్రధానంగా యువత, విద్యార్థులు గంజాయిలాంటి వ్యసనానికి దూరంగా ఉండాలి. ఎక్కడైనా గంజాయి క్రయవిక్రయాలు, సరఫరా, సేవించడం లాంటి సంఘటనలు వెంటనే సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తే వాటిని అడ్డుకుంటాం. మహిళలు, యువతుల రక్షణ కోసం షీటీంలు సమర్థవంతంగా పని చేస్తున్నాయి. యువత పాటు అందరు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలిగినా పోలీసులను ఆశ్రయించాలి.

క్రైం కార్నర్

చికిత్స పొందుతూ ఒకరి మృతి

గంగాధర, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పురుగుల మందు తాగిన గంగాధర మండల కేంద్రానికి చెందిన పొన్నాల అంజయ్య(55) అనే వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గంగాధరకు చెందిన పొన్నాల అంజయ్య ఇటీవల మధురానగర్‌లో కొత్త ఇంటిని కట్టుకున్నాడు. దీనికి 10లక్షల రూపాయల వరకు అప్పులు చేశాడు. అప్పులు ఎలా చెల్లించాలని మన స్తాపం చెందిన అంజయ్య ఈనెల 19న పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎంకు తరలించారు. పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. అంజయ్య కుమారుడు రాజు ఫిర్యారు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కారును ఢీ కొన్న బస్సు .. తప్పిన ప్రమాదం

శంకరపట్నం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలం కేశవపట్నం శివారులో కరీంనగర్-వరంగల్ రహదారిపై ఆదివారం ఓ ప్రైవేట్ టూరిస్టు బస్సు కారును వెనుక నుంచి ఢీ కొన్న ఘటన చోటు చేసుకుంది. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కేశవ ఎట్నం గ్రామానికి చెందిన చింతం సత్యనారాయణ తన కారులో అయ్యప్పస్వాములతో కలిసి కేశవపట్నం నుంచి వంకాయగూడెం శివారులో ఉన్న అయ్యప గుడికి వెళ్తున్నారు. ఈ క్రమంలో హుజూరాబాద్ వైపు నుంచి కరీంనగర్ వెళ్తున్న ఓ ప్రైవేట్ టూరిస్టు బస్సు కారును వెనుక నుంచి ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారు వెనుక భాగం ధ్వంసమైంది. కాగా కారులో ప్రయాణిస్తున్న వారు ప్రమాదం నుంచి బయటపడ్డారు. చింతం సత్యనారాయణ ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

చోరీలకు పాల్పడుతున్న యువకుడి అరెస్టు

- రూ.6లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం



మాట్లాడుతున్న సీఐ ఇంద్రసేనారెడ్డి

కోల్‌సిటీ, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): జల్సాల కోసం దొంగతనాలకు పాల్పడుతున్న ఓ యువకుడిని గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి ఆదివారం అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి ఆరు లక్షల రూపాయల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం గోదావరిఖని వన్‌టౌన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో సీఐ అరెస్టు వివరాలను వెల్లడించారు. గోదావరిఖని రమేష్‌నగర్‌కు చెందిన ఐత వెంకటేష్(27) కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కారు నడుపుతూ వచ్చే డబ్బులతో మద్యానికి అలవాటు పడి అప్పులు చేసేవాడని, చేసిన అప్పులు తీరక దొంగతనాలు చేస్తున్నాడని సీఐ తెలిపారు. ఈ నెల 14న ద్వారకానగర్‌లో సింగరేణి ఉద్యోగి చిలుకలపెల్లి రమేష్ ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లగా గమనించిన వెంకటేష్ ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లో బీరువాలోని నాలుగు తులాల బంగారం, 30తులాల వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లాడన్నారు. దొంగతనం చేసిన ఆభరణాలు తాకట్టుపెట్టి వచ్చిన డబ్బులతో జల్సా చేస్తుండగా సాంకేతిక ఆధారాలతో నిందితుడిని గుర్తించి పట్టుకున్నట్టు సీఐ పేర్కొన్నారు. కేసు ఛేదించిన ఎస్‌ఐ భూమేష్, క్రైమ్ పార్టీ కానిస్టేబుళ్లు తీట్ల శ్రీనివాస్, వెంకటేష్‌ను అభినందించారు.

గంజాయి విక్రయిస్తున్న ఒకరి అరెస్టు

ఎల్లారెడ్డిపేట, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులో గంజాయి విక్రయించేందుకు వచ్చిన సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం కన్నేపల్లి గ్రామానికి చెందిన యువకుడు పబ్బతి రాహుల్‌ను అరెస్టు చేసినట్లు, అతడి వద్ద నుంచి 70 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రమాకాంత్ ఆదివారం తెలిపారు. ఎల్లారెడ్డిపేట శివారులోని దుమాల వంతెన వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా రాహుల్ అనుమానాస్పదంగా చిక్కాడని పేర్కొన్నారు. అదుపులోకి తీసుకొని విచారించగా కొంతకాలంగా ఎల్లారెడ్డిపేట సిరిసిల్ల ప్రాంతాల్లో యువకులకు గంజాయి విక్రయిస్తున్నట్లు అంగీకరించాడని తెలిపారు. అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చగా న్యాయమూర్తి 15 రోజులు జైలు శిక్ష విధించారని వివరించారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

● 15 తులాల బంగారం, రెండు లక్షల నగదు అపహరణ

కమాన్‌పూర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పోస్టాఫీస్ కాలనీలో తాళం వేసి ఉన్న ఇంట్లో తాళం పగలగొట్టి దొంగలు చొరబడి 15 తులాల బంగారం, రెండు లక్షల నగదును ఎత్తికెళ్లిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన అంజనీదేవి చికిత్స నిమిత్తం వారం రోజుల క్రితం మంచిర్యాల ఆసుపత్రికి వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న బంగారం, నగదు ఎత్తు కెళ్లారు. తిరిగి ఆదివారం సాయంత్రం ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఉండటంతో లోపలికి వెళ్లి చూడగా బీరువాలో దుస్తులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటన స్థలానికి చేరుకొని దొంగతనం జరిగిన తీరుపై విచారణ జరుపుతున్నారు.

రేషన్ బియ్యం తరలిస్తున్న ఒకరి రిమాండ్

సిరిసిల్ల క్రైం, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మంలంలోని వట్టిపల్లెకు చెందిన గుగులోతు పాండును ఆదివారం రిమాండ్‌కు తరలించామని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. పాండు జీవనోపాధి కోసం 15 ఏళ్ల క్రితం జిల్లెలకు వచ్చి స్థిరపడ్డాడని, కొంత మందితో కలిసి ముఠాగా ఏర్పడి రేషన్ బియ్యం దందా నిర్వహిస్తున్నాడని పేర్కొన్నారు. జిల్లాలోని పలు మండలాల్లో రేషన్ బియ్యంను కొనుగోలుచేసి వాటిని మహారాష్ట్ర వంటి ప్రాంతాలకు తరలిస్తున్నట్లు తెలిపారు. ఇల్లంతకుంట మండలంలోని కూనబోయినపల్లిలో పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించి అరెస్టు చేశారన్నారు. పాండుపై జిల్లాలోని ముస్తాబాద్, తంగళ్లపల్లి, సిరిసిల్ల టౌన్, ఇల్లంతకుంట పోలీస్‌స్టేషన్‌లలో 12 కేసులు, సిద్దిపేట జిల్లాలో రెండు కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు.

అనారోగ్యంతో విద్యార్థిని మృతి

- ప్రిన్సిపాల్ నిర్లక్షమే కారణమని పోలీసులకు తల్లిదండ్రుల ఫిర్యాదు

జమ్మికుంట, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న వనపాకల నిత్యశ్రీ(15) అనారోగ్యంతో వరంగల్ ఎంజీఎంలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారు జామున మృత్యువాత పడింది. కేజీబీవీ ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వల్లనే తమ కుమార్తె మృతి చెందిందని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మొగుళ్లపల్లి మండలం ముల్కలపల్లి గ్రామానికి చెందిన వనపాకల రవి-కవిత దంపతుల కుమార్తె నిత్యశ్రీ ఆరో తరగతి నుంచి కేజీబీవీలో చదువుతోంది. నిత్యశ్రీ తల్లిదండ్రులు ఉపాధి కోసం పట్టణంలోని కృష్ణాకాలనీలో నివాసం ఉంటున్నారు. ఈ నెల 17న నిత్యశ్రీ కాళ్లకు పుండ్లు కావడంతో ప్రిన్సిపాల్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. తల్లిదండ్రులు అదే రోజు ఆస్పత్రికి తీసుకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించారు. మరుసటి రోజు పాఠశాలలో దిగబెట్టారు. తిరిగి ఈ నెల 21న మళ్లీ జ్వరం రావడంతో కుటుంబ సభ్యులకు సిబ్బంది ఫోన్ ద్వారా సమాచారం అందించారు. శనివారం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చూపించడంతో మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు సూచించారు. దీంతో చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారు జామున మృతి చెందింది.. విషయం తెలుసుకున్న డీఈవో జనార్దన్ రావు పాఠశాలకు చేరుకొని విచారణ చేపట్టారు. ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వల్లే తమ కుమార్తె మృతి చెందిందని విద్యార్థిని తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ సీఐ వరంగంటి రవికుమార్ తెలిపారు.

మాజీ ఎంపీ గొట్టె భూపతి సతీమణి మృతి

కరీంనగర్ క్రైం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి మాజీ ఎంపీ గొట్టె భూపతి భార్య శాంత (76) ఆదివారం మరణించారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె కరీంనగర్‌లోని తన నివాసంలో మధ్యాహ్నం మరణించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లికి చెందిన గొట్టె భూపతి కరీంనగర్ మంకమ్మ తోటలో నివాసం ఉంటున్నారు.ఆయన ఎంపీగా, నేరెళ్ల ఎమ్మెల్యేగా రెండు విడుతలు పనిచేశారు. ఆయన కుమారుడు గొట్టె సుధీర్‌బాబు ప్రస్తుతం రాచకొండ పోలీస్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు.

సహారా ఇండియా బాధితులకు డబ్బులు చెల్లించాలి



బాధితులతో కలిసి ధర్నా చేస్తున్న సంఘ నాయకులు

కోరుట్ల, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): సహారా ఇండియాలో డిపాజిట్ చేసిన బాధితులకు వెంటనే డబ్బులు చెల్లించాలని బాధితుల సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు పూజిత డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలోని సాయిబాబ దేవాలయంలో సహార ఇండియాలో డిపాజిట్ చేసిన బాధితులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గత పార్లమెంట్ ఎన్నికలో బాధితులకు డబ్బులు అందే విధంగా చర్యలు తీసుకుంటామని ప్రదాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట నిలబెట్టుకుని బాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బాధితులు జక్కుల గణేష్, ముత్యాల నరేష్, రామస్వామి, నారాయణ, శ్రీనివాస్, సిరుపురం రాజు కుమార్, బోప్పరాతి పురుషోత్తం, అల్లె గంగాధర్, ప్రభాకర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ, అంతర్జాతీయ క్రీడల్లో రాణించాలి



మాట్లాడుతున్న బీఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి

సిరిసిల్ల టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ స్థాయి నుంచి జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో క్రీడాకారులు రాణించాలని బీఆర్ఎస్ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణంలో రైజింగ్ ఫిట్నెస్, స్పోర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ జూనియర్స్ బాలబా లికలు, అండర్ - 19 విభాగం టోర్న మెంట్‌ను పారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరించి మన ప్రాంతానికి గుర్తింపు తీసుకురావాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓట ములు సహజమన్నారు. హ్యాండ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యద ర్శి బవసవేణి లక్ష్మణ్, జిల్లా జాయింట్ సెక్రెటరీ ప్రభాకర్, అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు, టోర్నమెంట్ నిర్వాహకుడు ప్రేమ్, ముస్తాబాద్ మాజీ ఎంపీపీ అక్కరాజు శ్రీనివాస్, కృష్ణ హరి తదితరులు పాల్గొన్నారు.

కన్నతల్లి దహన సంస్కారాలు మరిచిన కూతుళ్లు

- అన్ని తానై నిర్వహించిన ఆనాథాశ్రమం నిర్వాహకుడు

రామడుగు, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాల గ్రామంలో తల్లి మృతి చెందినా కూతుళ్ల దహన సంస్కారం చేసేందుకు ముందుకు రాలేదు. రామగుడు మండల వెదిర గ్రామానికి చెందిన దుర్గమ్మ(65) భర్త గతంలోనే మృతి చెందాడు. ఆమెకు ముగ్గురు కూతుళ్ల ఉన్నారు. అందిరికీ వివాహం చేసింది. కొంత కాలం పాటు స్థానికంగా కూలి పనులు చేసుకుంటూ జీవితం వెళ్లదీసింది. వృద్ధాప్యం మీద పడడంతో పనులు చేయలేక పోతున్నది. దీంతో వృద్ధాప్యంలో తనను కూతుళ్ల పట్టించుకోవడం లేదని, న్యాయం చేయాలని రామగుడు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లింది. పోలీసులు కూతుళ్లకు ఫోన్ చేస్తే తమకు తల్లికి సంబంధం లేదంటూ సమాధానం చెప్పారు. దీంతో పోలీసులే మండలంలోని వెలిచాల గ్రామంలోని స్పందన అనాథ ఆశ్రమంలో చేర్పించారు. దుర్గమ్మ ఇటీవల అనారోగ్యం బారిన పడింది. దీంతో ఆశ్రమం నిర్వాహకులు కరీంనగర్‌లోని ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించి ఆదివారం మృతి చెందింది. మృతి వార్తను కూతుళ్లకు ఆశ్రమ నిర్వాహకుడు మంచికట్ల శ్రీనివాస్ తెలియజేసినా వారు రాలేదు. దీంతో శ్రీనివాసే దుర్గమ్మకు దహన సంస్కారాలు నిర్వహించారు.

ఉత్సాహంగా రాష్ట్రస్థాయి కరాటే పోటీలు



విజేతలకు పతకాలు అందజేస్తున్న ఏసీపీ ఎం రమేష్

జ్యోతినగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎన్టీపీసీ టీవీ గార్డెన్స్‌లో ఆదివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) రాష్ట్రస్థాయి కరాటే పోటీలు ఉత్సాహంగా జరిగాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి 200 మంది కరాటే క్రీడాకారులు (విద్యార్థులు) పాల్గొన్నారు. స్పయిరింగ్, డెమాన్‌స్ట్రేషన్(కటా) విభాగంలో పోటీలు ఉత్కంఠభరితంగా జరిగాయి. కార్యక్రమానికి గోదావరిఖని ఏసీపీ రమేష్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు మెడల్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ క్రీడల వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవడుతుందని, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందన్నారు. ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రెటరీ కొమురోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

మల్యాల, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని తాటిపల్లి బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ టి.మానస తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో ఆదివారం కరీంనగర్‌లో నిర్వహించిన సీనియర్ బాలికల విభాగం ఖోఖో పోటీలలో కె.మనుస్మిత, ఆర్.మనీషా, ఎస్.రేవతి, సీహెచ్ సంజన, ఏ.జస్మిక, ఎస్.సంజన ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు. విద్యార్థులు క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు.

ఉమ్మడి జిల్లా సీనియర్స్ ఖో-ఖో జట్ల ఎంపికకు స్పందన



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న డైట్ లెక్చరర్ లక్ష్మారెడ్డి

కరీంనగర్ స్పోర్ట్స్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా సీనియర్స్ ఖో-ఖో జట్ల ఎంపిక పోటీలకు విశేష స్పందన లభించింది. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించిన ఈ పోటీలకు ఉమ్మడి జిల్లాలోని 85 మంది మహిళలు, 70 మంది పురుష క్రీడాకారులు హాజరయ్యారు. క్రీడాకారులకు వేర్వేరుగా ఖో-ఖో పోటీలను నిర్వహించారు. కరీంనగర్ డైట్ లెక్చరర్ లక్ష్మారెడ్డి పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఖో-ఖో పోటీల్లో రాణించడం అభినందనీయమన్నారు. క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయన్నారు. జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై మహేందర్ రావు పోటీల నిర్వహణను పర్యవేక్షించారు. ఈ పోటీల నిర్వహణలో జిల్లా ఖో-ఖో అసోసియేషన్ సభ్యులు చిట్టి తిరుపతి రెడ్డి, సీఐ కుమారస్వామి, వంగపల్లి సూర్యప్రకాశ్, కట్ల సంతోష్, కరుణాకర్, డి ప్రసాద్, అంతర్జాతీయ ఖో-ఖో క్రీడాకారులు గెల్లు మధుకర్, పండుగ ఆనంద్, వెంకటేష్, జలంధర్, వ్యాయామ ఉపాధ్యాయులు యోగేష్, ఇక్బాల్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సదర్ ఉత్సవం

- భారీగా తరలివచ్చిన జనం

- హాజరైన కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజు



మాట్లాడుతున్న కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజు

కళ్యాణ్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): గోదావరిఖనిలో ఆదివారం రాత్రి సదర్ ఉత్సవం ఘనంగా జరిగింది. శ్రీకృష్ణయాదవ్ సంఘం నాయకుడు శ్రీధర్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో సదర్ ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గోదావరిఖనిలో సదర్ ఉత్సవం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఉత్సవం పండుగలా కనిపిస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సదర్ ఉత్సవాన్ని అధికారికంగా ప్రకటించడం హర్షణీయమన్నారు. సదర్ ఉత్సవం అందరిని ఐకమత్యంగా ఉండేలా తయారు చేస్తుందని, ఆత్మగౌరవంగా పెంపొందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. కర్ణాటక ఎమ్మెల్సీ నాగరాజు హాజరై యాదవులు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భారీ దున్నపోతులను ప్రదర్శించారు. వాటిని చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. కార్యక్రమంలో యాదవ సంఘాల నాయకులు మెండె లింగయ్య, మేకల సమ్మయ్య యాదవ్, గోపు ఐలయ్యయాదవ్, మేకల మల్లేషం, గుంపుల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.



సదర్‌లో దున్నపోతును ప్రదర్శిస్తున్న నిర్వాహకులు

రాజన్నకు భక్తుల మొక్కులు



రాజన్నను దర్శించుకుంటున్న భక్తులు

వేములవాడ కల్చరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజన్న ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి సుమారు 50 వేల మందికి పైగా తరలివచ్చారు. కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించుకొని ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. రాజన్నకు అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కును చెల్లించుకున్నారు. అనంతరం పార్వతిపరమేశ్వరులను దర్శించుకు న్నారు. అనుబంధ ఆలయాల్లో కుంకుమ పూజలు, కల్యాణమండపంలో ఏర్పాటు చేసిన హోమంలో పాల్గొన్నారు. కార్తీక మాసం చివరి ఆదివారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు వచ్చారు. ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించారు. అంతకుముందు కోడె మొక్కు క్యూలో భక్తులు నాలుగు గంటల సమయం పట్టింది.

వైభవం.. సామూహిక కార్తీక దీపోత్సవం

వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలోని కళావేదికలో ఏర్పాటు చేసిన సామూహిక కార్తీక దీపోత్సవం వైభవంగా కొనసాగుతోంది. ఆలయానికి వచ్చిన భక్తులు, పట్టణ మహిళలు పెద్ద సంఖ్యలో కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

ధర్మపురి క్షేత్రంలో కార్తీక సందడి



స్వామి వారిని దర్శనం చేసుకుంటున్న భక్తులు

ధర్మపురి, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలో ఆదివారం కార్తీక భక్తుల సందడి నెలకొంది. కార్తీక మాసం సందర్భంగా క్షేత్రానికి భారీగా భక్తులు తరలి వచ్చారు. స్థానిక శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి, అనుబంధ శ్రీ రామలింగేశ్వ స్వామి ఆలయాల్లో భక్తుల రద్దీ పెరిగింది. గోదావరి నదిలో భక్తులు కార్తీక స్నానాలు ఆచరించారు. గోదావరి పౌరోహితులచే సంకల్పాది పూజలు చేయించుకున్నారు. నరసింహుని ఆలయంలో భక్తులు అభిషేకాది పూజలు, కుంకుమార్చన, స్వామి వారల నిత్య కళ్యాణం జరిపించి పూజలు చేశారు. ఆలయం ఆవరణలో గల ఉసిరిక చెట్టు చుట్టు ప్రదక్షిణాలు చేసి, లక్ష వత్తులు వెలిగించి, కార్తీక దామోదరుడిని పూజించారు. గోదావరి పౌరోహితులకు, బ్రాహ్మణులకు, అర్చకులకు దీప దానం చేసుకున్నారు. యమ ధర్మరాజు ఆలయం వద్ద గండ దీపంలో నూనె పోసి భక్తి శ్రద్ధలతో పూజలు జరిపారు. అందంగా పూలతో అలంకరించిన స్వామి వారలకు ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, అర్చకులు, నిత్య పూజలు, అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాలు భక్తిగీతాలతో ప్రతి ధ్వనించాయి. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో అర్చకులు, సిబ్బంది భక్తులకు తగు సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ఉపప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్యులు, ముఖ్య అర్చకులు సీహెచ్ రమణాచార్యా, నంబి నరసింహమూర్తి, అభిషేక్ పౌరోహితులు బొజ్జ సంతోష్‌కుమార్, సంపత్‌కుమార్, రాజగోపాల్, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

23 రోజు ఘనంగా గోదావరి హారతి

కార్తీక మాసం పురస్కరించుకుని ధర్మపురి వద్ద గోదావరి హారతి 23 వ రోజు ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాసం ఆరంభం నుండి లోక క్షేమార్థం, విశ్వ శాంతి కోసం జరిగే కార్యక్రమంలో భాగంగా ఆలయ వేదపండితులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు, మహిళలు మంగళ వాయిద్యాలు వెంటరాగా గోదావరి నది వరకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయ వేదపండితులు బొజ్జ రమేష్‌శర్మ మంత్రోచ్చరణల మధ్య అర్చకులు దేశం సుభిక్షంగా ఉండాలని, పంటలు సమృద్ధిగా పండాలని కోరుతూ విశేష పూజలు జరిపారు. గంటల తరబడి రాత్రి వరకు నదీ మాతకు హారతి ఇచ్చి కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి వేళలో మహిళలు దొప్పలో దీపాలు వెలిగించి గోదావరి నదిలో వదిలి పుణ్యప్రాప్తి పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, వేదపండితులు పాలెపు ప్రవీణ్‌కుమార్‌శర్మ, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచారి, ఆలయ అభిషేక్ పౌరోహితులు బొజ్జ సంతోష్‌కుమార్, సంపత్‌కుమార్, రాజగోపాల్, అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

పీఆర్ ఇంజనీర్స్ అసోసియేషన్
పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా జగదీశ్‌బాబు

కరీంనగర్ టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పంచాయతీరాజ్ ఇంజనీర్స్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా పెండోట జగదీశ్‌బాబు ఎన్నికయ్యారు. ఆదివారం కరీంనగర్‌లోని తెలంగాణ పంచాయతీరాజ్ డిప్లమా ఇంజనీర్స్ అసోసియేషన్ భవన్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సర్వసభ్య సమావేశం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెండోట జగదీశ్‌బాబు (ఏఈ, శ్రీరాంపూర్), జనరల్ సెక్రటరీగా జి.అంజనేయులు, వైస్ ప్రెసిడెంట్‌గా పి.శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ఎ.రాజశేఖర్, జాయింట్ సెక్రటరీగా ఎం.శ్రీదర్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎస్.విజయసారధి, ట్రెజరర్‌గా కె.వెంకటేశం, సలహాదారుగా ఎం.వెంకటస్వామి, స్టేట్ ఈసీ మెంబర్‌గా డి.రవీంద్రనాథ్, ఆడిటర్‌గా ఎం.వరలక్ష్మి ఎన్నికైనట్లు ప్రకటించారు.

రామగుండం ఎన్టీపీసీకి అవార్డుల పంట

- ఆర్ఈడీకి లీడర్ సీఈవో, హెచ్ఆర్‌కు మరో నాలుగు అవార్డులు



హెచ్ఆర్ ఎక్స్‌లెన్స్ అవార్డు అందుకుంటున్న విజయ్‌కుమార్, ప్రజ్ఞ

జ్యోతినగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లా రామగుండం ఎన్టీపీసీకి మరోసారి జాతీయస్థాయి అవార్డుల పంట పండింది. గోవాలో శనివారం రాత్రి జరిగిన అపెక్స్ ఇండియా ఫౌండేషన్ అవార్డుల కార్యక్రమంలో రామగుండం ప్రాజెక్టు అధికారులకు పురస్కారాలను అందజేశారు. ఎన్టీపీసీ ఆర్ఈడీ కేదార్ రంజన్ పాండుకు లీడర్ సీఈవో ఆఫ్ ద ఇయర్ 2024 అవార్డు, టెక్నాలజీ ఎక్స్‌లెన్స్ కేటగిరిలో ప్లాటినం అపెక్స్ అవార్డు, హెచ్ఆర్ ఎక్స్‌లెన్స్‌లో గోల్డ్ అవార్డు, ట్రైనింగ్ ఎక్స్‌లెన్స్ గోల్డ్ అవార్డు, సేఫ్టీ అండ్ ఆక్యుపేషనల్ హెల్త్‌లో గోల్డ్ అవార్డు లభించాయి. ఎన్టీపీసీ ఆర్ఈడీ కేదార్ రంజన్, ఏజీఎం(హెచ్ఆర్) విజయ్ కుమార్ సిక్దర్, అధికారి ప్రజ్ఞ అవార్డులను అందుకున్నారు.

చలితో జాగ్రత్త..

- జలుబు, ఫ్లూ విస్తరించే అవకాశం
- పిల్లలు, వృద్ధులకు సమస్యలు వచ్చే అవకాశం



కొద్ది రోజులుగా చలి తీవ్రత పెరుగుతోంది. చలికాలం అంటేనే జలుబు, ఫ్లూ ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా



చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. గుండె సంబంధిత సమస్యలతో బాధపడు తున్నవారు చలికి ఎక్కువగా ప్రభావితమవుతారు. శ్వాస సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

- సుభాష్‌నగర్, ఆంధ్రజ్యోతి

తీసుకోవాల్సిన జాగ్రత్తలు...

- చిన్న పిల్లలకు రెగ్యులర్‌గా వ్యాక్సీన్స్ వేయించాలి. వ్యాక్సీన్స్‌తో కొన్ని సమస్యలను దూరం చేయవచ్చు. జలుబు, ఫ్లూ వంటివి కనిపించనపుడు వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. చలికాలం పిల్లలకు ఎక్కువగా ద్రవ పదార్థాలను అందించాలని వైద్యులు సూచిస్తున్నారు. పెద్దలలో ఆస్తమా, గుండె జబ్బులు ఉన్నవారు వారు రెగ్యులర్‌గా వాడే మందులు అందుబాటులో ఉంచు కోవాలి. దుమ్ము, ధూళి పనులకు దూరంగా ఉండాలి.
- వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలి. శరీర ఉష్ణోగ్రతలు తగ్గకుండా ఉన్ని దుస్తులను ధరించాలి. చిన్నపిల్లలు, వృద్ధులు బయటకు వెళ్ళకుండా చూసు కోవాలి. కాళ్ళు, చేతులను గోరువెచ్చని నీటితో కడుక్కో వాలి. బయటకు వెళ్ళేవారు మాస్క్, శానిటైజర్ వినియోగించాలి.



● సమతుల ఆహారం తీసుకోవాలి

రోగ నిరోధక వ్యవస్థను మెరుగు పరిచేందుకు విటమిన్లు, ఖనిజాలు అందించే ఆహారాన్ని తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. పుష్కలంగా పండ్లు, కూరగా యలు, సిట్రస్ పండ్లు, బ్రకోలి తినడం ఆరోగ్యానికి మంచిది. శరీరాన్ని రీహైడ్రేట్‌గా ఉంచేందుకు నీరు, హెర్బల్ టీలు, వెచ్చని సూపులు, తీసుకోవాలి.

● క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి

సాధారణ రోజుల్లో కంటే చలికాలం వ్యాయామం అనేది చాలా ముఖ్యం. శారీరక శ్రమ రోగ నిరోధకశక్తిని ఎంచుతుంది. చాలి కాలం బయట వ్యాయామం వీలు కాకపోతే ఇంట్లో యోగా, జిమ్ చేయాలి. బయట వ్యాయామం చేయాల్సి వస్తే వెచ్చటి దుస్తులు ధరించాలి.

వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి

-డాక్టర్ రఘురామన్, ఫిజీషియన్



చలికాలం రక్తనాళాలు దగ్గరకు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా గుండె, కిడ్నీ, ఆస్తమా వంటి సమస్యలు ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండాలి. జలుబు, ఫ్లూ లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టరు సంప్రదించాలి. బయటి ఆహారాన్ని తీసుకోకపోవడం మంచిది. వేడి ఆహారాన్ని తీసుకోవాలి.

పిల్లల విషయంలో అప్రమత్తంగా ఉండాలి



-డాక్టర్ అజయ్‌కుమార్, పిల్లల వైద్య నిపుణుడు

చలికాలం పిల్లలను అవసరమైతే తప్ప బయటకు తీసుకెళ్లకూడదు. శ్వాస సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. బయటకు వెళ్ళినపుడు మాస్క్ తప్పనిసరిగా ధరించాలి. జలుబు, ఫ్లూ వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.

ఊపిరితిత్తుల వ్యాధులు వచ్చే ప్రమాదం

-డాక్టర్ సుమలత, చెస్ట్ ఫిజీషియన్



చలికాలంలో ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉంది. ఆస్తమా, సీవోపీడీ, బ్రాంకైటీస్, అలెర్జీ వంటి వ్యాధులు వస్తాయి. ఆస్తమా ఉన్న వారు మరింత అప్రమత్తంగా ఉండాలి. జలుబుతో బాధపడేవారిలో కొందరికి న్యుమోనియా బారిన పడే ప్రమాదం ఉంది. తప్పనిసరిగా మాస్కు ధరించాలి.

తెలంగాణలో ప్రజాస్వామ్యం ఖూనీ

- అబద్ధాలు ఆడడంలో సీఎంకు డబుల్ పీహెచ్‌డీ ఇవ్వొచ్చు - దేవుళ్లపై ఒట్టు పెట్టి మోసం చేసిన రేవంత్‌రెడ్డి - మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు



హుజూరాబాద్‌లో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్‌రావు

హుజూరాబాద్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అబద్ధాలు ఆడడంలో డబుల్ పీహెచ్‌డీ ఇవ్వొచ్చని అన్నారు. హుజూరాబాద్‌లో నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేసిన దళితబంధు పథకం ద్వారా ఎంతో మంది దళితులు ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. రెండో విడత దళితబంధుపై కూడా ఫ్రీజింగ్ ఎత్తివేసి వెంటనే వారి అకౌంట్లో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. దళితబంధు కోసం హుజూరా బాద్‌లో ధర్నాకు దిగిన దళిత కుటుంబాలకు అక్రమంగా అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దళితబంధు రెండో విడత డబ్బులు ఇచ్చే విషయంలో అసెంబ్లీలో మాట్లాడు తానన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహా రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పా రని అన్నారు. ఇకనైనా సీఎం రేవంత్‌రెడ్డి బుద్ధి తెచ్చుకొని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన విషయాన్ని మహారాష్ట్ర ప్రజలు గమనించి ఓడించారన్నారు. ముఖ్యమంత్రి ఎక్కడికెళ్లి ప్రచారం చేసిన అక్కడ ఓడిపోవడం ఖాయమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏ ప్రాంతానికి వెళ్లిన అక్కడి సభలో దేవుళ్ల మీద ఒట్లు వేస్తూ వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తానని చెప్పి మోసం చేశారన్నారు. దేవుళ్ల మీద ఒట్లు వేసి మోసం చేసిన ముఖ్యమంత్రికి ప్రజలను మోసం చేయడం పెద్ద పనేమీ కాదన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తానని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు.బీఆర్ఎస్ హయాంలో కట్టిన కాళేశ్వరంతో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న పంట పొలాలు సస్య శ్యామలమయ్యాని, వాటిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాళేశ్వరం కూలిపోయిందని అపవాదం నెట్టారన్నారు. కూలిపోయిందని చెప్పిన కాళేశ్వరమే కాంగ్రెస్ పార్టీకి దీపమైందన్నారు. కాళేశ్వరం కూలిపోతే హైద్రాబాద్ ప్రజల మంచినీటి కోసం 20 టీఎంసీలు అవసరమవుతుందని, వెంటనే కాళేశ్వరం నుంచి టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి ఎలా చెప్పారని ప్రశ్నించారు. మూసీ నదిలో కూడా ఐదు టీఎంసీల నీళ్లతో కలుపుతానని ఎలా చెప్పారో చెప్పాలన్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి కాళేశ్వరం కూలిందంటుంటే మరోవైపు వారి మంత్రులే గడచిన పదేళ్లలో తెలంగాణలో అత్యధికంగా వ్యవసాయ ఉత్పత్తులు పెరిగాయని ఎలా చెబుతున్నారని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ నీళ్ల కోసం ఎన్నో ఆలోచనలు చేసి కాళేశ్వరం ప్రాజెక్టు ఏర్పాటు చేసి లక్షల ఎకరాలకు నీళ్ల అందించారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటికి కేవలం 30లక్షల మెట్రిక్ టన్నుల పంట పండితే కేసీఆర్ పాలనలో పదేళ్లలో కోటి 54లక్షల మెట్రిక్ టన్నుల పంట పండిందన్నారు. స్వయంగా దేశ ప్రధాని లోక్‌సభలోనే నీళ్ల విషయంలో కేసీఆర్‌ను పొగిడారని గుర్తు చేశారు. లగచర్ల విషయంలో ముఖ్యమంత్రి అబద్ధం ఆడడానికి సిగ్గుండాలన్నారు. ముఖ్యమంత్రి ఇలాకాలోనే ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా రైతులు పోరాడుతున్నారన్నారు. జూలై 19, 2024 ఫార్మా సిటీకి గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏర్పాటు అని ఇలా చెబుతారన్నారు. ఫార్మాసిటీ ఏర్పాటు చేసే భూముల్లో తొండలు కూడా గుడ్లు పెట్టవని ముఖ్యమంత్రి చెప్పిన మాటలు అబద్ధమని రైతులు స్వయంగా అక్కడ పచ్చని పొలాలు చూపుతున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులకు ఇచ్చిన తొమ్మిది హామీల్లో ఒకటి కూడా పూర్తి స్థాయిలో అమలు కాలేదన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్లు బండ శ్రీనివాస్, ఎర్రోల్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామ కృష్ణారావు, తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు పాల్గొన్నారు.

అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎన్నిక

సుభాష్‌నగర్, నవంబరు24(ఆంధ్రజ్యోతి): తెలంగాణ డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా డివిజన్ అకౌంట్స్ ఆఫీసర్ అధ్యక్ష, కార్యదర్శులను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా వి చంద్రకళ, కార్యదర్శిగా ఎం వీణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా రామకృష్ణ, టీజీవో సంఘం నాయకుడు మడిపెల్లి కాళీచరణ్, టీఎన్‌జీవో సహాధ్యక్షుడు ఒంటెల రవీందర్‌రెడ్డి, కోశాధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి, రాజేశ్‌భరద్వాజ్, గంగారపు రమేశ్, పోలు కిషన్, లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత అటవీశాఖ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

మానకొండూర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్-వరంగల్ అటవీశాఖ విశ్రాంత గెజిటెడ్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మానకొండూర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాజీపేట పురుషోత్తం, ప్రధానకార్యదర్శిగా కే. మహేందర్ రాజు, ఉపాధ్యక్షులుగా అశోక్‌రావు, శ్రీనివాస్ రావు, సంయుక్త కార్యదర్శులుగా వి పురుషోత్తంరావు, బి. సమ్మిరెడ్డిని ఎన్నుకున్నారు. కోశాధికారిగా ఎం ప్రకాశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా నరేందర్‌రావు, దేవాచారి, కార్యవర్గ సభ్యులుగా ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, మధుసూదన్‌రావు, నరేందర్, ఎంఎ వాహబ్, అశోక్, ప్రేమ్‌సాగర్, సాంబమూర్తి, షకీల్‌పాష, యాకయ్య, ముఖ్య సలహాదారుడిగా క్రిష్టారెడ్డి, సలహాదారుడిగా మల్లారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నేత భూపాల్

జ్యోతినగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మతోన్మా దాన్ని పెంచి పోషిస్తున్న బీజేపీ సర్కారుకు వ్యతిరేకం గా పోరాడాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కె భూ పాల్ అన్నారు. సీపీఎం మూడో జిల్లా మహాసభల సందర్భంగా ఆదివారం జరిగిన ప్రతినిధుల సభలో భూపాల్ ప్రసంగించారు. మతాన్ని అడ్డుపెట్టుకొని బీజేపీ దేశంలో రాజకీయం చేస్తోందని, ప్రజల మధ్య విభేదాలు సృష్టించి రాజకీయ లబ్ధికోసం బీజేపీ ప్రయ త్నిస్తున్నదని ఆరోపించారు. వివిధ మతాలు, కులాలు, భాషలు, సంస్కృతులతో భిన్నత్వంలో ఏక త్వంతో జీవిస్తున్న ప్రజల్లో బీజేపీ చిచ్చు పెట్టింద న్నారు. హిందూ రాజ్యాన్ని స్థాపించాలనే ఆర్ఎస్ఎస్ ఎజెండాను బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ సర్కారు ప్రయత్నిస్తోందన్నారు. సనాతన ధర్మం అనే నినాదాన్ని తీసుకు వచ్చి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే కుట్రకు బీజేపీ తెరలేపిందన్నారు. ఈ పరిస్థితుల్లో సామ్రాజ్యవాద సర్కారుకు వ్యతిరేకంగా, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. యువతను చైతన్యవంతుల్ని చేసి ఆ శక్తులపై పోరాటం చేసే విధంగా సీపీఎం శ్రేణులు కృషి చేయాలన్నారు.

● మహాసభలలో తీర్మానాలు..

సీపీఎం జిల్లా మహాసభల సంద్భంగా వివిధ తీర్మానాలను ఆమోదించారు. జిల్లాలో సమగ్రాభివృద్ధికి సీపీఎం కృషి చేస్తుందని తీర్మానించారు. కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానలకు వ్యతిరేకంగా ఈనెల 26న జిల్లా కేంద్రం, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలను చేపట్టాలని, పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, చెక్ డ్యాంలు నిర్మించి రైతులకు సాగునీరు అందించాలని తీర్మారం చేశారు. కాంట్రాక్టు కార్మికులకు 26 వేల రూపాయ కనీస వేతనం చెల్లించాలని, పారిశ్రామిక ప్రాంతంలోని రాజీవ్ రహదారిపై ఫ్లై ఓవర్ నిర్మించాలని, రామగుండంలో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రిని నిర్మించాలని, రామగుండంలో విమానాశ్రయం, మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రంలో బస్ డిపో ఏర్పాటు చేయాలని తదితర తీర్మానాలను చేశారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు టి జ్యోతి, జిల్లా కార్యదర్శి వై యాకయ్య, నాయకులు రామాచారి, ఎన్ బిక్షపతి, నాంసాని శంకర్, గీట్ల లక్ష్మారెడ్డి, రాఘవరెడ్డి, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు. కాగా సభకు ముందు పార్టీ సీనియర్ నేత, దివంగత సీతారం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు.

ఎట్టకేలకు మోక్షం

- సూరమ్మ చెరువు కాలువల పనులకు అనుమతి
- భూసేకరణకు నోటిఫికేషన్
- పరిహారం పంపిణీకి అధికారులు చర్యలు
- రూ. 10 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు



సూరమ్మ చెరువు

కథలాపూర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న కుడి, ఎడమ కాలువల నిర్మాణ పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. మూడు మండలాల వరప్రదాయినిగా ఉన్న సూరమ్మ చెరువుకు కుడి, ఎడమ కాలువలు నిర్మిస్తే దాదాపు 45 వేల ఎకరాలు బీడు భూములు సస్యశ్యామలం కానున్నాయి. ప్రభుత్వం భూసేకరణ నిమిత్తం నోటిఫికేషన్ విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో అధికార యంత్రాంగం నష్టపరిహారం పంపిణీ కోసం ఏర్పాట్లలో నిమగ్నమైంది. వాస్తవానికి 520 ఎకరాలకు సుమారు రు. 70 కోట్ల మేర నిధులు అవసరమని అధికార యంత్రాగం భావిస్తోంది. ఇటీవల రు. 10 కోట్లు పరిహారం నిమిత్తం మొదటి విడతగా విడుదల చేసి జిల్లా కలెక్టర్ ఖాతాకు జమ చేశారు. దీంతో యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేశారు.

● 520 ఎకరాల భూములకు..

కుడి, ఎడమ కాలువల నిర్మాణంలో బీమారం, మేడిపల్లి, కథలాపూర్ మండలాల్లో 520 ఎకరాల భూమి రైతాంగం కోల్పోతు న్నారు. గత ప్రభుత్వంలోనే సర్వేలు పూర్తి చేసినప్పటికీ నష్ట పరిహారం విడుదలలో జాప్యం చేశారు. అయితే ఈ పనులను వెన్సా అనే కంపెనీ రు. 206 కోట్లతో పూర్తి చేయడానికి ఆరేళ్ల కిందటే ఒప్పందం కుదుర్చుకుని ఇప్పపల్లి శివారులో క్యాంపు ఏర్పాటు చేసుకున్నారు. ఇసుక సహా ఇతరత్రా మెటీరియల్‌ను సిద్ధం చేసుకున్నప్పటికీ నష్టపరిహారం రైతులకు అందనిదే పనుల ప్రారంభానికి అవకాశం లేకుండా పోయింది. కలికోటలో 48 ఎకరాల 31గుంటలు, పోతారంలో 24.17 ఎకరాలు, తాండ్ర్యాలలో 42.22 ఎక రాలు, అంబారిపేటలో 73.03 ఎకరాలు, దుంపెటలో 28.02 ఎకరాలు, చింతకుంటలో 24.33 ఎకరాలు, గంబీ ర్‌పూర్‌లో 50.04 ఎకరాలు, ఇప్పపల్లిలో 39.11 ఎకరాలు, పోసానిపేటలో 20.17 ఎకరాలు, మేడిపల్లి మండలంలోని దమ్మన్నపేటలో 05.06 ఎకరాలు, బీమారం మండలంలోని మన్నెగూడెంలో 37.14 ఎకరాలు, గోవిందారంలో 104 ఎకరాలు, బీమారంలో 22.18 ఎకరాల భూమి కోల్పోతోంది. ఈ మధ్యకాలంలో భూముల క్రయవిక్రయాలు జరిపితే వారి వివరాలను రెవెన్యూ అధికారులు సేకరించడానికి చర్యలకు ఉపక్రమించారు. 60 రోజుల్లో రైతులు అభ్యంతరాలు తెలపడానికి అవకాశం ఇచ్చారు. గ్రామాల వారీగా సభలు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. ఎకరానికి ప్రభుత్వ విలువ ప్రకారం ఎంత ధర ఇస్తారనేది ఇంకా నిర్ణయించలేదని తెలిసింది.



ఇసుకను సిద్ధం చేసుకున్న కాంట్రాక్టర్

హౌసింగ్ సొసైటీ కార్యవర్గం ఎన్నిక

సుభాష్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): జిల్లా సహకార శాఖ ఉద్యోగుల హౌసింగ్ సొసైటీ ఎన్నికలు నిర్వహించారు. ఆదివారం నగరంలోని సహకార భవన్‌లో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షుడిగా చంద్రప్రకాశ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా లక్ష్మణచారి, కార్యదర్శిగా శ్యామ్ సుందర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా జమున రాణి, ఉద్యోగి ట్రెజరర్ డైరెక్టర్‌గా నర్సయ్య, డైరెక్టర్లుగా మహ్మద్ జలాలుద్దీన్ అక్బర్, సురేందర్‌రెడ్డి, మహ్మద్ అసద్, రాజేంద్ర ప్రసాద్, రాములు, రవికుమార్, మహ్మద్ గయాజ్ అహ్మద్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సహకారశాఖ జెఆర్/డీసీవో రామాంజనేయచార్యులు, ఎస్‌రాజయ్య పాల్గొన్నారు.

రసాయన శాస్త్రంలో డాక్టరేట్

గణేశ్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): రసాయన శాస్త్రంలో చేసిన పరిశోధనకు దాసరి రఘుకు శాతవాహన విశ్వవిద్యాలయ ఇన్చార్జి పరీక్షల నియంత్రణ అధికారి రంగప్రసాద్ డాక్టరేట్ ప్రకటించారు. డిజైన్, సింథసిస్, కారెక్టరైజేషన్ అండ్ యొలాజికల్ ఎవాల్యూషన్ ఆఫ్ సమ్ నావెల్ హెటిరోసైక్లిక్ కాంపౌండ్స్ అనే అంశంపై రసాయన శాస్త్ర విభాగ ఆచార్యులు నమ్రత పర్యవేక్షణలో దాసరి రఘు పరిశోధన పూర్తి చేశారు.

నేడు ఆలయ వార్షికోత్సవం

కరీంనగర్ కల్చరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): నగరంలోని యజ్ఞవరాహ క్షేత్రంలో మహాలక్ష్మీ అమ్మవారి ఆలయ వార్షికోత్సవాన్ని సోమవారం నిర్వహిస్తున్నట్లు సర్వవైదిక సంస్థానం ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ శ్రీభాష్యం వరప్రసాద్‌శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.

బ్లాంకెట్ల పంపిణీ

సుభాష్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్య మహాసభ మహిళ ఆధ్వర్యంలో ఇటుకబట్టీ కార్మికులకు బ్లాంకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు చకిలం స్వప్న, శ్రీనివాస్, లావణ్య పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

కరీంనగర్ రూరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలం బొమ్మకల్ గ్రామంలో బొమ్మకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేఖా సాగర్ సంతాన సాఫల్య కేంద్రం వారి సౌజన్యంతో ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ శిబిరానికి డాక్టర్ రేఖ రాణి హాజరై సంతానం లేని దంపతులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు పురమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారానికి చర్యలు'



శ్రీరాంనగర్ కాలనీలో సమస్యలు తెలుసుకుంటున్న మేయర్ సునీల్‌రావు

కరీంనగర్ టౌన్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): నగరంలోని శ్రీరాంనగర్ కాలనీ రోడ్ నంబర్-3లోని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మేయర్ యాదగిరి సునీల్‌రావు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆ కాలనీ ప్రజలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేయర్ సునీల్‌రావు, మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కాలనీలో పర్యటించి, అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరించి మెరుగైన వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులో శాతవాహన యూనివర్శిటీ రోడ్డును అభివృద్ధి చేశామని, గడిచిన నాలుగేళ్లలో విద్యానగర్, ఆదిత్యనగర్, శ్రీరాంనగర్‌కాలనీ, కొత్త యాశ్వాడ, హరిహరనగర్‌కాలనీ, కురుమవాడలో మట్టిరోడ్లను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేశామని తెలిపారు. నగర ప్రజల కోసం నైట్ ఫుడ్ కోర్టులను కూడా ఏర్పాటు చేశామని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాక పోవడంతో ప్రారంభించిన కొన్ని పనులు పెండింగ్‌లోనే ఉన్నాయని తెలిపారు. సీఎం అస్యూరెన్స్‌తో పాటు అదనంగా మరో 100 కోట్లు విడుదల చేస్తే పనులన్నింటిని పూర్తి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని మేయర్ చెప్పారు. నగరంలో 90శాతం పనులను పూర్తిచేసి సుందరనగరంగా తీర్చిదిద్దామని, మిగిలిన 10శాతం పనులను కూడా పూర్తి చేసేందుకు నిధులు రావలసి ఉందన్నారు. ఈకార్యక్రమంలో డీఈ లచ్చిరెడ్డి, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

'కవులు సమాజ నిర్దేశకులు'



కవన పరిమళాలు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అతిథులు

కరీంనగర్ కల్చరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కవులు సమాజ నిర్దేశకులని తెలంగాణ బీసీ వెల్ఫేర్ స్కూల్స్ సంయుక్త సంచాలకుడు జీవీ శ్యాంప్రసాద్‌లాల్ అన్నారు. ఆదివారం భగత్‌నగర్ వివేకానంద విద్యానికేతన్ స్కూల్లో 'కవి సాయంత్రం' గ్రూప్‌కు చెందిన 'కవన పరిమళాలు' పుస్తకావిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరణ అనంతరం మాట్లాడారు. 'కవి సాయంత్రం' ద్వారా ఇలాంటి బృహత్తర కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఫిలిం సొసైటీ అధ్యక్షుడు పొన్నం రవిచంద్ర మాట్లాడుతూ సోషల్ మీడియా వేదికగా ఇంత మంచి కార్యక్రమం చేపట్టడం అభినంద నీయమని అన్నారు. ఇలాంటి సాహితీ మూర్తులకు తన వంతుగా ఏదైనా సహకారం అందిస్తానని అన్నారు. అనంతరం ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన కవులను, రచయితలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అన్నవరం దేవేందర్, నంది శ్రీనివాస్, గాయని ఒల్లాల వాణి, సంస్థ వ్యవస్థాపకుడు ముక్కెర సంపత్‌కుమార్, విద్యాసంస్థల చైర్మన్ సొగాని కొమురయ్య, దేవర కనకయ్య, ఎడెల్లి రాములు, మధు మురళి, బేతి కవిత, డాక్టర్ మాలతీ లత, నలందదాస్ తదితరులు పాల్గొన్నారు.

యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

కరీంనగర్ స్పోర్ట్స్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్ అన్నారు. ఆదివారం పతంజలి యోగా సమితి నిర్వహించిన యోగా టీచర్ సర్టిఫికెట్ ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై యోగా శిక్షకులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో పాటు ఆహారపు అలవాట్లు, జీవనశైలి వ్యక్తి యొక్క తత్వంపై ప్రభావం చూపుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో యువభారత్ రాష్ట్ర అధ్యక్షులు ముత్యాల రమేశ్, జిల్లా అధ్యక్షులు కొండ లక్ష్మీబాబు, ఉపాధ్యక్షులు గగ్గం మధు, భారత్ స్వామి, బాధ్యులు ఏలేటి శ్రీనివాస్, శ్రవణ్ కుమార్, జ్యోతిర్మయి, నాగమణి, భాగ్య, పతంజలి బాధ్యులు ఐలయ్య, సత్యనారాయణ, పరశురాం, నరేందర్ పాల్గొన్నారు.

లాడ్జీల్లో పోలీసుల తనిఖీలు

కరీంనగర్ క్రైం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్‌లోని పలు లాడ్జీలను ఆదివారం రాత్రి వన్ టౌన్ సీఐ బిల్లా కోటేశ్వర్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు వ్యక్తుల ఆధార్ కార్డులు, గుర్తింపు కార్డులను పరిశీలించారు. ఫింగర్ ప్రింట్ డివైస్‌తో తనిఖీ చేశారు. కొందరు అనుమానుతులను ప్రశ్నించి వదిలేశారు.

కొనసాగుతున్న పశు గణన

కరీంనగర్ రూరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలంలో పశు గణన కొనసాగుతోంది. 17 గ్రామాల్లో పశు గణన కార్యక్రమం ఈనెల 20న ప్రారంభమైంది. పశు గణన నిర్వహించేందుకు పశు సంవర్ధక శాఖకు చెందిన ఆరుగురిని ఎన్యూమరేటర్లుగా, బొమ్మకల్ పశు వైద్యాధికారి రామకృష్ణను సూపర్ వైజర్‌గా నియమించారు. బొమ్మకల్‌లో గ్రామంలో వేరుగా సర్వే చేసేందుకు ప్రత్యేకంగా ఒక ఎన్యూమరేటర్‌ను నియమించారు. సర్వే వచ్చే సంవత్సరం ఫిబ్రవరి 28 వరకు కొనసాగుతుందన్నారు.

ఉచిత వైద్యశిబిరం

సుభాష్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మంకమ్మతోట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్టేడియం సమీపంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బూర్ల విద్యాసాగర్, కార్యదర్శి అంబటి రవీందర్‌రాజు పాల్గొన్నారు.

ఉచితంగా హీమోఫీలియా ఇంజక్షన్ల పంపిణీ

సుభాష్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): హీమోఫీలియా వ్యాధిగ్రస్తులకు ఉచితంగా ఇంజక్షన్లను పంపిణీ చేశారు. ఆదివారం జిల్లా ఆసుపత్రిలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఇంటాస్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈశిబిరంలో 58మంది హీమోఫీలియా బాధితులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమన్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఇంటాస్ ఫౌండేషన్ పెద్దపల్లి చాప్టర్ అధ్యక్షుడు మురళికృష్ణ, ఉపాధ్యక్షుడు రాంప్రసాద్, కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు హరీష్, మహేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

హన్మంతరావు కుటుంబానికి మంత్రి శ్రీధర్‌బాబు పరామర్శ

కరీంనగర్ అర్బన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మాజీ డీసీసీ అధ్యక్షుడు కటకంట హన్మంతరావు కుటుంబాన్ని ఆదివారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించారు. కరీంనగర్‌లోని హన్మంతరావు నివాసానికి వెళ్ళి ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఠాకూర్ మక్కాన్‌సింగ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సంతోష్‌కుమార్, నాయకులు ఆకారపు భాస్కర్‌రెడ్డి, వాహజొద్దీన్, దామోదర్ పాల్గొన్నారు.

నేటి నుంచి అయ్యప్ప దీక్షాపరులకు అన్నప్రసాద వితరణ

కరీంనగర్ కల్చరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): నగరంలోని బొమ్మకల్ రోడ్ కృష్ణానగర్, అయ్యప్ప నూతన ఆలయ నిర్మాణం వద్ద అభయాంజనేయస్వామి దేవాలయంలో సోమవారం నుంచి జనవరి 2 వరకు దీక్షాపరులకు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేస్తున్నట్లు అర్చకుడు తాటిచెర్ల హరికిషన్‌శర్మ ఒక ప్రకటనలో తెలిపారు.

నేటి నుంచి అయ్యప్ప దీక్షాపరులకు భిక్ష

కరీంనగర్ కల్చరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): నగరంలోని జెడ్‌పి క్వార్టర్స్‌లోని అయ్యప్ప దేవాలయంలో సోమవారం నుంచి జనవరి 8వ తేదీ వరకు అయ్యప్ప దీక్షాపరులకు దాతల సహకారంతో భిక్ష ఏర్పాటు చేస్తున్నట్లు ఈఓ కొన్న కాంతారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు?

(5వ పేజీ తరువాయి)

అభ్యర్థుల ఎంపిక విషయంలో చేసిన సర్వేలో వెల్లడైన అన్ని అభిప్రాయాలను పరిగణలోకి తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం ఈ స్థానంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన సీనియర్ నేత, మాజీ మంత్రి టి జీవన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ స్థానాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ పార్టీ తిరిగి నిలబెట్టుకోవాలని భావిస్తూ ఆచీతూచి అడుగులు వేస్తున్నది. తిరిగి జీవన్‌రెడ్డిని అభ్యర్థిగా ఎంపిక చేసే అవకాశాన్ని కూడా తోసి పుచ్చలేమని పార్టీకి చెందిన నేతలు అంటున్నారు. జీవన్‌రెడ్డి ఇప్పటికే నరేందర్‌రెడ్డికి ఆశీస్సులు అందించి ముందుకు సాగమని చెప్పడంతోనే ఆయన తన ప్రచారాన్ని ప్రారంభించారని అంటున్నారు. గెలుపునే ప్రధానంగా తీసుకున్నప్పుడు ఎలాంటి ఊహించని నిర్ణయమైనా జరుగవచ్చని పార్టీ వర్గాలు అంటున్నాయి. దీంతో గాంధీభవన్‌లో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపిక విషయంలో జరిగే సమావేశం రాజకీయ ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది.

వర్ష జువెల్లర్స్ ప్రారంభం



కేంద్ర మంత్రి బండి సంజయ్‌తో వర్ష జువెల్లర్స్ యాజమాన్యం, కుటుంబసభ్యులు

కరీంనగర్ టౌన్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): నగరంలోని టవర్‌సర్కిల్‌లో ఏర్పాటు చేసిన వర్ష జువెల్లర్స్‌ను కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆడ్లూరి లక్ష్మన్‌కుమార్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జువెల్లర్స్ యజమానులు ఎ.వీరేశం, పి.వేణుగోపాల్, బి.రాజు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర నాయకులకు స్వాగతం పలికి సత్కరించారు.

సర్వేను వేగవంతం చేయండి : డిప్యూటీ కమిషనర్

కరీంనగర్ టౌన్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): నగరంలో ఇంటింటి కుటుంబ సమగ్ర సర్వేను వేగంగా పూర్తి చేయాలని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ సువార్త సూపర్‌వైజర్లు, ఎన్యూమరేటర్లను ఆదేశించారు. ఆదివారం ఆమె నగరంలోని పలు చోట్ల సర్వే చేస్తున్న తీరును ఆకస్మికంగా తనిఖీ చేశారు. తీగులగుట్టపల్లిలో సర్వేను పరిశీలించి సర్వేను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆన్‌లైన్ సెంటర్‌ను పరిశీలించి ఆపరేటర్లకు పలు సూచనలు చేశారు. సర్వే సమాచారాన్ని వేగంగా కంప్యూటర్లలో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు.

పూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి

గణేశ్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): నగరంలోని జ్యోతిబాపూలే మైదానంలో జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాలు ఏర్పాటు చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కి ఆదివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్‌లో బీసీ సంక్షేమ భవన్‌కు భూమి కేటాయించి నిర్మాణం చేయించాలని కోరారు. కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్, రచమల్ల రాజు, కాసరాజు, కొట్టే శివతో పాటు బీసీ సంక్షేమ సంఘం, అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

సుభాష్‌నగర్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ప్రతిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. నగరంలోని మంకమ్మతోటలో గల ప్రతిమ అర్బన్ హెల్త్ సెంటర్‌లో పలు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో కార్పొరేటర్స్ డిండిగాల మహేశ్, బర్కత్, ఆసుపత్రి అడ్మినిస్ట్రేటర్ ప్రసాద్‌రావు, డాక్టర్ రఘునాథరావు పాల్గొన్నారు.

'నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి'

కరీంనగర్ టౌన్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తనను ఆశీర్వదించి ఎమ్మెల్సీగా గెలిపించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి కోరారు. ఆదివారం నగరంలో పట్టభద్రులతో ఏర్పాటు చేసిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సేవ చేయాలనే లక్ష్యంతో ఎమ్మెల్సీగా పోటీచేస్తున్న నాకు సంపూర్ణ మద్దతునిచ్చి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ఎన్‌సీసీ ఆవిర్భావ దినోత్సవం



ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న ఎస్సారార్ ఎన్‌సీసీ కేడెట్లు

కరీంనగర్ స్పోర్ట్స్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): నగరంలోని ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ఎన్‌సీసీ యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్‌సీసీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఎదిగేందుకు ఎన్‌సీసీ దోహదపడుతుందన్నారు. కార్యక్రమలో ఎన్‌సీసీ కళాశాల అధికారి కెప్టెన్ రేల్ల సంజీవ్ పాల్గొన్నారు.

● నగరంలోని పారమిత పాఠశాలలో నేషనల్ రేసింగ్ డే వేడుకలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. నగరంలోని కేర్ నియో హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ అనాధ పిల్లల ఆశ్రమానికి నిత్యావసర సరుకులు, పుస్తకాలు అందజేశారు. కార్యక్రమలో పారమిత పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, రాకేశ్, ప్రాచీ, రశ్మిత, అనూకర్‌రావు, వినోద్‌రావు, వీయుఎం ప్రసాద్ పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

కరీంనగర్ టౌన్: ఎన్‌సీసీ వారోత్సవాలను పురస్కరించుకొని నగరంలోని కార్ఖానగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎన్‌సిసి కెడెట్లు ప్రభుత్వ వృద్ధుల ఆశ్రమంలోని వృద్ధులకు, అంధులకు పండ్లను పంపిణీ చేశారు. ఆదివారం జరిగిన ఈకార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వహణ అధికారి రాధిక, పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్‌సిసి కెడెట్లు పాల్గొన్నారు.


మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

గంగాధర, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో డిసెంబరు ఒకటో తేదీన నిర్వహించే మాలల సింహగర్జన పోస్టర్‌ను మండల కేంద్రంలో ఆదివారం మాల మహానాడు రాష్ట్ర నాయకుడు వెన్న రాజమల్లయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో 10 లక్షల మందితో సింహగర్జన నిర్వహిస్తున్నట్లుతెలిపారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఎవరు లబ్ధి పొందారో సర్కార్ శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మేడి అంజయ్య, కాడే శంకర్, తాళ్ల వెంకటేశ్, గంట శ్రీనివాస్, తాళ్ల సురేష్, శ్రీనివాస్, స్వామి,నర్సయ్య, నరేష్ పాల్గొన్నారు.

హుజూరాబాద్: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో డిసెంబరు 1న వర్గీకరణకు వ్యతిరేకంగా నిర్వహించే మాలల సింహగర్జన పోస్టర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సొల్లు బాబు, కాయిత రాములు, పాక సతీష్, స్వామి, నర్సింగం, సునీత, పుష్పలత, శ్రీనివాస్, భిక్షపతి, మొగిలి, సంపత్, నరసింగం, రఘుపతి, రాజమౌళి, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

రామడుగు: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మాలల సింహగర్జన పోస్టర్‌ను ఆవిష్కంచారు. కార్యకరమంలో జిల్లా అధ్యక్షుడు కాడే శంకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వెంకన్న, కార్పొరేటర్ గంట శ్రీనివాస్, రాజమల్లయ్య, అధ్యక్షుడు కర్నే శ్రీనివాస్, జవాజి కాంతయ్య, గునుకొండ లచ్చయ్య, మాదం మన్నె కిష్టాఫర్ పల్వాటి తదితరులు ఉన్నారు.

హుజూరాబాద్ కోర్టులో ఈ సేవా కేంద్రం ప్రారంభం



ఈ సేవా కేంద్రంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు

హుజూరాబాద్ లీగల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): దేశ వ్యాప్తంగా అన్ని కోర్టులలో ఈ సేవా కేంద్రాలని సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ నరసింహులు ఆదివారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా హుజూరాబాద్ కోర్టులోని ఈ సేవా కేంద్రాన్ని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి అలేఖ్య స్థానికంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఈ సేవా కేంద్రాల ద్వారా కక్షిదారులు కేసు వివరాలని తెలుసుకోవడానికి చాలా సులభంగా ఉంటుందన్నారు. న్యాయవాదులందరూ ఈ సేవా కేంద్రాలలో తమ కేసులను దాఖలు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో మొదటి, రెండో మేజిస్ట్రేట్‌లు పద్మసా యిశ్రీ, స్వాతిలతో పాటు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్, సెక్రటరీ తిరుపతి, వైస్ ప్రెసిడెంట్ రమేశ్ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కార్యవర్గం

శంకరపట్నం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలం ముత్తారం గ్రామంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యవర్గాన్ని జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల సమ్మయ్య సమక్షంలో ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నూనె రమేశ్, కార్యదర్శిగా రేగుల కుమార్, కోశాధికారిగా పల్లె రమేశ్‌ను ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా ఆళ్ల ధనంజయ, పొన్నాల లక్ష్మణ్, మంద చంద్రమౌళి, బండారి భాస్కర్, కొలిపాక రాయలింగు, నూనె అయిలయ్య, నూనె సదయ్య, లేగల రాజయ్య, చంద్రయ్య, బండి చంద్రయ్య, కొలిపాక శంకర్, సుద్దాల చంద్రయ్య, నూనె సమ్మయ్యను ఎన్నుకున్నారు.

'చలో కలెక్టరేట్'కు తరలిరావాలి



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న జేఏసీ సభ్యులు

గంగాధర, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): పెండింగ్ బిల్లుల చెల్లించాలని కోరుతూ తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమానికి తరలిరావాలని మాజీ సర్పంచ్‌ల జేఏసీ జిల్లా అధ్యక్షుడు జోగు లక్ష్మీరాజం పిలుపునిచ్చారు. జేఏసీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని గంగాధరలో ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో అప్పులు చేసి, భార్య నగలు తాకట్టు పెట్టి అభివృద్ధి పనులు చేసి అప్పుల్లో కూరుకుపోయామని చెప్పారు. 11 నెలలుగా బిల్లులు రాక పలువురు సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నా ప్రభుత్వానికి పట్టింపు లేకుండా పోయిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 330 కోట్లు సర్పంచ్‌లు గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. బిల్లులు చెల్లించాలని వినతి పత్రాలు అందజేసినా ప్రభుత్వంలో స్పందన లేదని వాపోయారు. బిల్లులు చెల్లించాలని ఆందోళనలు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించామని తెలిపారు. ఇందులో భాగంగా సోమవారం కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిచ్చామని తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ గౌవరాధ్యక్షుడు నవీన్‌రావు, నాయకులు మడ్లపల్లి గంగాధర్, వేముల దామోదర్, నజీర్‌హుస్సేన్, మల్లేశం, వేముల అంజీ, ఆదిమల్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీతో క్రమశిక్షణ

హుజూరాబాద్‌రూరల్, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎన్‌సీసీ శిక్షణతో ఉత్తమ క్రమశిక్షణ అలవడుతుందని కళాశాల సెక్రటరి, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. మండలంలోని సింగాపూర్ గ్రామంలోని కిట్స్ ఇంజరింగ్ కళాశాలలో 76వ ఎన్‌సీసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కళాశాల డైరెక్టర్ శంకర్ అధ్యక్షతన నిర్వహించారు. వారం రోజులుగా నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి కల్లం రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి: ఎన్‌సీసీ శిక్షణతో విద్యార్థుల లో దేశభక్తి పెరుగుతుందని రుక్మాపూర్ సైనిక స్కూల్ డైరెక్టర్ కల్నల్ కేసి రావు అన్నారు. ఆదివారం స్కూల్‌లో ఎన్‌సీసీ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీకాళహసి, ఎన్‌సీసీ కేర్ టేకర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

శంకరపట్నం, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శంకరపట్నంలో హడక్ కమిటీ పార్లమెంట్ సభ్యుడు మోరె ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సుపరిపాలన అందించడంతో పాటు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఇప్పటికి తెలంగాణ అంతట కనిపిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మా జీ రాష్ట్ర అధికార ప్రతినిధి దామర సత్యం, మానకొండూర్ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జీ ఎడ్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

'కక్ష పూరితంగానే బోర్డు తొలగింపు'

హుజూరాబాద్‌రూరల్, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు కక్షపూరితంగా లారీతో ఢీకొట్టి బీజేపీ ఏర్పాటు చేసిన కమాన్ బోర్డును తొలగించారని పార్టీ జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ అన్నారు. మండలంలోని కందుగుల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట 1998లో బీజేపీ బోర్డును ఏర్పాటు చేసిందని తెలిపారు. 2011లో రోడ్డు విస్తరణలో భాగంగా బోర్డును యధాస్థానంలో ఉంచేందుకు అప్పుడే పిల్లర్లను సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కానీ బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు లారీతో బోర్డును తొక్కించారని, అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే బోర్డును తొలగించారని ఆరోపించారు. తిరిగి యాదస్థానంలో బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు మాసాడి మత్యుంరావు, కొండం రాజిరెడ్డి, కేసిరెడ్డి విజేందర్‌రెడ్డి, రావుల రాజిరెడ్డి, చిట్యాల రాజిరెడ్డి, చిట్యాల స్వాతి, ఎలగందల లక్ష్మీనారాయణ, సాంబయ్య, ముప్పు మహేష్, గాజె ఓదెలు, రొంటాల శ్రీనివాస్, చిట్యాల కొమల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

గోపాల్‌రావుపేటలో హిందూ ఏక్తాయాత్ర

రామడుగు, నవంబరు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో ధర్మ జాగరణ కమిటీ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర-హిందూ ఏక్తా యాత్ర ఆదివారం నిర్వహించారు. ఈ యాత్రలో నిత్య జనగణమన కమిటీ అధ్యక్షుడు ఎడవల్లి మహిపాల్‌రెడ్డి, వినాయక భజన మండలి అధ్యక్షుడు చాడ గంగాడిరెడ్డి, నవయుగ యూత్ క్లబ్ ప్రెసిడెంట్ ఎడవల్లి ఆనందరెడ్డి, పద్మ శాలి సంఘం యూత్ వైస్ ప్రెసిడెంట్ కొలిపాక కమలాకర్, బీఆర్ఎస్ నాయకులు రెండ్ల మల్లేశం, యువ మోర్చా అధ్యక్షుడు పోచంపల్లి నరేష్ పాల్గొన్నారు.

దళితకాలనీలో విరిగి పడిన స్తంభం



కాలనీలో రోడ్డుకు అడ్డుగా ఉన్న స్తంభం

గంగాధర, నవంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని దళితకాలనీలో రెండు నెలల క్రితం గాలివానకు విద్యుత్ స్తంభం విరిగిపడింది. రోడ్డుకు అడ్డుగా ఉన్నప్పటికీ దాన్ని తొలగించక పోవడంతో కాలనీవాసులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. స్తంభం విరిగిపోయి కరెంట్ సరఫరా నిలిచిపోయిన విషయాన్ని విద్యుత్ అధికారులకు స్థానికులు తెలిపారు. దీంతో 60 మీటర్ల దూరంలోని మరో స్తంభం నుంచి విద్యుత్ సరపరా పునరుద్ధరించారు. కానీ విరిగిపడిన స్తంభాన్ని మాత్రం అధికారులు సరి చేయడం లేదు. మరో వైపు కాలనీకి వీధి దీపాలు ఏర్పాటు చేయక పోవడంతో రాత్రి వేళల్లో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోయారు. విద్యుత్ అధికారులు కొత్త స్తంభం ఏర్పాటు చేయడంతో పాటు వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు.

సంక్షిప్తం..

● హుజూరాబాద్: పట్టణంలోని సీనియర్ టీడీపీ నాయకుడు గుర్రం వెంకటేశ్వర్లు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి మంత్రి సీతక్క పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● మానకొండూర్: మండలంలోని ఈదులగట్టెపల్లి గ్రామంలో షార్ట్‌సర్క్యూట్‌తో ఇంటికి మంటలు అంటుకుని సజీవ దహనమైన అంగిడి సాయికుమార్ (8) కుటుంబానికి ఆదివారం ఉమ్మడి జిల్లా ఆదివాసీ ఎరుకల ఉద్యోగుల సంఘం సభ్యులు 10వేల రూపాయలు అందజేశారు.

- బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఈదులగట్టెపల్లి గ్రామానికి చెందిన అప్పని తిరుపతిని నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గండమల్ల ఆనంద్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.

● హుజూరాబాద్‌రూరల్: మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన కుడికాల భాస్కర్‌ను బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమిస్తూ బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్‌కుమార్ నియామక ఉత్తర్వులు అందజేశారు.

- మండలంలోని చెల్పూర్ గ్రామంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ వొడితెల ప్రణవ్ సహకారంతో నిర్వహించిన వైద్య శిబిరానికి స్పందన లభించింది.

- చెల్పూర్ గ్రామానికి చెం దిన వైద్య విద్య చదువుతున్న వెన్నెల అనే విద్యార్థిని తల్లిదండ్రులకు యాప్ టీవీ సీఈవో పాడి ఉదయ్‌నందన్‌రెడ్డి సమకూర్చిన రూ. 25 వేల చెక్కును నాయకులు అందజేశారు.

- మండలంలోని సింగాపూర్ గ్రామంలో జయన్న ఫౌండేషన్ సరిత జైపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో సుమారు 500ల మందికి కంటి పరీక్షలు నిర్వహించి కంటి చుక్కల మందులను పంపిణీ చేశారు.

● తిమ్మాపూర్: హుజూరాబాద్ పర్యటనకు వెళుతున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావుకు అలుగునూర్ శివారులో జిల్లా, మండల బీఆర్ఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.

● జమ్మికుంట: జమ్మికుంట పట్టణం మీదుగా హుజూరాబాద్‌కు వెళ్తున్న మాజీ మంత్రులు తన్నీరు హరీష్‌రావు, గంగుల కమలాకర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణదాసులను మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు.

● వీణవంక: మండలానికి ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు రాగా గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు.